కొత్త ఆలోచనలతో బోధించాలి



ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో సాయిరెడ్డి

పూడూరు మే 27: విద్యార్థులకు నూతన ఆలోచనలతో విద్యను అందించాలని మండల విద్యాధికారి సాయిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండల పరిధిలోని ఎంకేపల్లి మోడల్ స్కూల్ లో బయోసైన్స్, ఫిజికల్ సైన్స్ లపై ఉపాధ్యాయులకు రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలోని తొమ్మిది మండలాలకు చెందిన 290 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు ఆయా అంశాలపై జిల్లా రిసోర్స్ పర్సన్స్ క్లుప్తంగా వివరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రాందాస్, లాల్య, రవికుమార్, వెంకటయ్య, శివకుమార్, బాల్‌రాజ్, భీమ్యా నాయక్, విజయ్‌కుమార్, నర్సింహులు, బుచ్చిలింగం, బిందుశిల్ప, ఉపాధ్యాయులు ఉన్నారు.

రైతులు అడిగిన ఎరువులనే ఇవ్వాలి



మన గ్రోమోర్ సిబ్బందితో మాట్లాడుతున్న ఏవో శ్రీకాంత్

మర్పల్లి, మే 27 : రైతులు అడిగిన ఎరువులనే ఇవ్వాలని ఏవో శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ఫర్టిలైజర్ దుకాణంలో మంగళవారం రైతు రవీందర్ రెడ్డి డీఏపీ ఎరువును తీసుకునేందుకు వెళ్లాడు.. అక్కడ ఉన్న సిబ్బంది డీఏపీ తో పాటు ఇతర ఎరువులు తీసుకోవాలని అనడంతో గొడవ పడ్డారు.విషయం తెలిసి ఏవో శ్రీకాంత్ మన గ్రోమోర్ షాపునకు వెళ్లి జరిగిన విషయం అడిగి తెలుసుకున్నారు. ఎరువుల దుకాణాల్లో రైతులు అడిగిన మందులు, ఎరువులు ఇవ్వాలని, వేరే మందులు, ఎరువులు ఇవ్వకూడదని హెచ్చరించారు. రైతులు ఎరువులు, మందులు కొనుగోలు చేసినప్పుడు రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని, వాటిని భద్రంగా ఉంచాలని సూచించారు.

యాభై శాతం సబ్సిడీ పై జీలుగ విత్తనాల పంపిణీ

కొడంగల్, మే 27: ఆగ్రో రైతు సేవ కేంద్రం, కొడంగల్ నందు బుధవారం ఉదయం 10: 30 గంటలకు 50% సబ్సిడీ పై జీలుగ (పచ్చి రొట్ట పైరు) విత్తనాల పంపిణీ జరుగుతుందని మండల వ్యవసాయాధికారి ఓ ప్రకటనలో తెలిపారు. విత్తనాలు కావల్సిన రైతులు సంబంధిత ఏఈవో ను సంప్రదించి పర్మిట్ జెనరేట్ చేసుకొని ఆగ్రో రైతు సేవ కేంద్రం, కొడంగల్ నందు జీలుగ విత్తనాలు తీసుకోవాలని తెలియజేశారు. ఇందుకు పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ అందించాలి ఉంటుందని తెలిపారు. క్వింటాల్ మొత్తం ధర రూ.14250/-రూపాయలుగా పేర్కొన్నారు. 50శాతం సబ్సిడీతో క్వింటాల్ కు రూ. 7125/- రూపాయలు రైతు వాట చెల్లించాల్సి ఉంటుందన్నారు. 30 కిలోల బ్యాగ్ ధర రూ. 2137.5 రూపాయలు రైతు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 30 కిలోల బ్యాగ్ 2.5 ఎకరాలకు సరిపోతుందని తెలిపారు. కాగా ఒక్క రైతుకి ఒక బాగు మాత్రమే ఇస్తారు. ఇప్పటికైతే 33 క్వింటాలు మాత్రమే అందుబాటులో ఉన్నట్లుగా పేర్కొన్నారు.

బొంరాస్ పేట: ఆగ్రో రైతు సేవ కేంద్రం తుంకిమెట్లలో 50% సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో పోలప్ప తెలిపారు. విత్తనాలు కావల్సిన రైతులు ఏఈఓను సంప్రదించి పర్మిట్ జెనరేట్ చేసుకొని జీలుగ విత్తనాలు తీసుకోవాలన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు పత్రాలు అందజేత

నవాబుపేట,మే27: మండల పరిధిలోని అర్కతల గ్రామంలో 20 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గ్రామ ప్రత్యేధికారి, ఎంపీవో విజయ్‌కుమార్ మంగళవారంఆర్డర్ కాపీలను అందజేశాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయనున్నట్లు తెలిపారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు గుర్తుజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమా, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు తల్లారి శేఖర్, లబ్ధిదారులు ఉన్నారు.

వీసా ఇంటర్వ్యూలో సాయం చేస్తానంటూ..

బంజారాహిల్స్, మే 27: వీసా ఇంటర్వ్యూలో సాయం చేస్తానంటూ డబ్బులు వసూలు చేసి మోసం చేసిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే.. గచ్చిబౌలిలో నివాసం ఉంటున్న కాసా ప్రణయ్ యాదవ్ అనే యువకుడు అమెరికాలోని రూట్జర్ యూనివర్సిటీలో ఎంఎస్ చేసేందుకు ఇటీవల వీసా దరఖాస్తు చేసుకున్నాడు. సయ్యద్ బషీర్ అనే వ్యక్తిని కన్సల్టెంటింగ్ సంస్థ నియమించింది. కాగా వీసా ఇంటర్వ్యూలో సాయం చేస్తానని, వీసా అధికారులతో మాట్లాడి ఒకే ఒక ప్రశ్న అడిగేలా చూస్తానంటూ బషీర్ నమ్మబలికాడు. దీనికోసం రూ.30వేలు తీసుకున్నాడు. అయితే వీసా ఇంటర్వ్యూలో ఏకంగా ఏడు ప్రశ్నలు వేయడంతోపాటు వీసా దరఖాస్తును రిజెక్ట్ చేశారు. దీంతో తనవద్ద డబ్బు తీసుకుని మోసం చేశాడంటూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

అడవుల సంరక్షణతోనే మనం సురక్షితం

సమావేశంలో మాట్లాడుతున్న డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్

యాలాల/ ధారూరు మే 27 : అడవుల సంరక్షణతోనే మనం సురక్షితంగా, ఆరోగ్యకరంగా ఉండగలమని డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్ అన్నారు. మంగళవారం ధారూరు రేంజ్, యాలాల మండల పరిధిలోని సంగాయిపల్లి తండా లో ధారూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్, సెక్షన్ ఆఫీసర్ కనకరాజు, శంకర్ లతో కలిసి అడవుల సంరక్షణపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవుల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకొనప్పుడే వన్యప్రాణులు క్షేమంగా అడవులలో సంచరిస్తాయన్నారు. వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. 2023 వ సంవత్సరంలో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద దరఖాస్తు చేసుకున్న వారు తమకు భూమి వస్తుందనే దృక్పథంతో అడవిని నరికి వేయడం జరిగిందన్నారు. కానీ చట్ట ప్రకారం కొంతమంది అర్హులు కాకపోవ డంతో వారి దరఖాస్తులను వివిధ స్థాయిలలో తిరస్కరించడం జరిగిందన్నారు. ఆ భూము ల్లో ఎవ్వరు కూడా సాగు చేయకూడదని ఒకవేళ సాగుకు ఉపక్రమిస్తే వారిపై చట్టపరిధిలో చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ట్రాక్టర్, జేసీబీ యజమానులు రాత్రి సమ యాల్లో అటవీ ప్రాంతంలోనికి వారి వాహనాలను పంపవద్దన్నారు. ఎవరైనా వాహనాలను వినియోగించినట్టు గుర్తిస్తే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు. అలాగే రవాణా శాఖకు ఆ వాహనాల వివరాలు అందించి భవిష్యత్తులో ఎలాంటి ఇతర పనులకు అలాంటి వాహనాలను వినియోగించకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు

ఉపాధి కూలీ మృతి

యాలాల మే 27: మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన అన్నారం హన్మంతు(35) మంగళవారం ఉదయం గ్రామంలో జరిగే ఉపాధి పనులకు వెళ్లాడు. పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే హన్మంతు మృతి చెందినట్లు నిర్ధారించారు. అయితే హన్మంతుకు గుండెపోటు రావడంతో మృతి చెందినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జరిగిన సంఘటనపై యాలాల పోలీసులను ఆశ్రయించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

తాండూరు రూరల్ మే 27 : తాండూరు మండలం వీర్ శెట్టిపల్లి గ్రామ సమీపంలోని కాగ్న వాగులో నుంచి పరశురాం అనే వ్యక్తి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా గోనూరు గేటు సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

రైతు గోస కాంగ్రెస్ సర్కార్‌కు పట్టదా?

తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్

కులకచర్ల, మే 27: రైతులు ఆందోళన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం చౌడపూర్ మండల పరిధిలోని అడవి వెంకటాపూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం వర్షానికి తడిసి మొలకలు ఎత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని వేసి పదిహేను రోజులు అవుతున్నా ఇప్పటివరకు డబ్బులు అందకపోవడమేమిటన్నారు. గత ప్రభుత్వంలో వేసిన నాలుగైదు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అయ్యేవని వివరించారు. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడమే ఇందుకు నిదర్శనమని ఇకనైనా రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే తీసుకొని వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు జుబేర్, మాజీ సర్పంచ్ రవి నాయక్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

రూ. 12 లక్షలతో మట్టి రోడ్డు పనులు ప్రారంభం

కులకచర్ల, మే 27: మండల పరిధిలోని బండమీది తండాలో ఉపాధి హామీ పథకం నిధులతో మట్టిరోడ్డు పనులు ప్రారంభించారు. రూ.12 లక్షలతో వేసే మట్టి రోడ్డు పనులను గ్రామస్తులు ఏపీవో చంద్రశేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ తమ పొలాలకు వెళ్లేందుకు మట్టి రోడ్డు వేసేందుకు కృషి చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవ్‌సింగ్, రాజు, వినోద్ కుమార్, మోతిలాల్, ఆంజనేయులు, దశరథ్, శ్రీను, శివాజీ, నర్సింహులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తా

ముజాహిద్ పూర్‌లో వర్షానికి కూలిన ఇంటిని పరిశీలిస్తున్న కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సంతోష్

కులకచర్ల, మే 27: అకాలవర్షాలతో కూలిన ఇండ్ల వివరాలు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి పంపిస్తామని కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో అకాల వర్షాలతో కూలిన పడగళ్ల వెంకటమ్మ ఇల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముజాహిద్ పూర్ గ్రామంలో గత రాత్రి కురిసిన వర్షానికి పడగళ్ల వెంకటమ్మ ఇళ్లు కూలిపోయిందని, అదేవిధంగా గ్రామంలో మరికొంత మంది ఇండ్లు దెబ్బతిన్నాయని వాటి వివరాలను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి పంపించి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యే విధంగా చూస్తామని తెలిపారు. క్రార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, నాయకులు జిల్లెల్ల పెంటయ్య పాల్గొన్నారు.

కెనడాలో ఉద్యోగాల పేరుతో మోసం

రూ.45లక్షలు తీసుకుని బోర్డు ఇప్పేసిన కన్సల్టెన్సీ

మల్కాజిగిరి, మే 27: కెనడాలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించిన ఓ కన్సల్టెన్సీ.. విద్యార్థుల నుంచి రూ.45లక్షలు వసూలు చేసి బోర్డు తిప్పేసింది. దీంతో బాధిత విద్యార్థులు మంగళవారం అల్వాల్ లయోలా కాలేజ్ వద్ద తమ గోడును వెల్లబోసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. అల్వాల్ లయోలా కాలేజికి చెందిన విద్యార్థులకు కెనడాలో ఉద్యోగం కల్పిస్తామని కాప్రా ఏఎస్ రావు నగర్‌లోని కన్సల్టెన్సీ హామీ ఇచ్చింది. దీనికి కాలేజీ ప్లేస్మెంట్ అధికారి భరోసా కూడా ఇచ్చారు. దీంతో విద్యార్థులు విజయ్, మహమ్మద్ హుజాఫ్, అంకిత్, రోణియలు రూ. 10 లక్షల చొప్పున రూ. 40 లక్షలు, మరో విద్యార్థి రూ. 5 లక్షలు.. మొత్తం రూ. 45 లక్షలు దశలవారీగా కన్సల్టెన్సీకి చెల్లించారు. జాబ్ వీసాతో పాటు ఆఫర్ లెటర్ రావడానికి దాదాపు10 నెలలు పడుతుందని నమ్మించారు. విద్యార్థులకు నమ్మకం కలగడానికి నకిలీ పత్రాలను చూపించారు. ఏడాది గడిచినా ఉద్యోగాలు ఇప్పించడంలేదు. కన్సల్టెన్సీ చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదు. అలాగే.. లయోలా కాలేజ్ ప్లేస్మెంట్ అధికారితో పాటు ప్రిన్సిపాల్ ను అభ్యర్థించినా పట్టించుకోవడంలేదని విద్యార్థులు వాపోయారు. చివరికి అల్వాల్ పోలీసులను ఆశ్రయించినా..వారినుంచి సరియైన సమాధానం ఇవ్వడంలేదని అన్నారు. తమ డబ్బు చెల్లించే విధంగా లయోలా కాలేజ్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ఆందోళన చేయడంతో కన్సల్టెన్సీ నుంచి జూన్ చివరి వారంలోగా డబ్బును తిరిగి ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని లయోలా ప్లేస్మెంట్ అధికారి హామీ ఇచ్చారని వారు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కులకచర్ల, మే 27: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కులకచర్ల ఎస్సై రమేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదో లింకులు పంపించి డబ్బులు వస్తాయని ఆశ చూపిస్తున్నారని ప్రజలు అలాంటి వాటికి మోసపోవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా బ్యాంక్ ఖాతాదారులపై తమ ప్రయోగాలు చేస్తున్నారని వీటిని ఎవరు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్

కులకచర్ల, మే 27: మండల పరిధిలోని కామునిపల్లి, చాపలగూడెం గ్రామాల్లో మంగళవారం టీబీ ముక్తాభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి, రక్తపోటు, హెచ్ఐవి, మధు మేహం వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి సీవై-టీబీ టెస్ట్ డోస్ ఎక్స్రేపరీక్షకు పంపించినట్లు, పరీక్షలు అవసరమైన వారికి చేయించినట్లు తెలిపారు. క్షయకు 15 రోజుల పైబడిన వారికి దగ్గు, ఛాతిలో నొప్పి, జ్వరము, బరువు తగ్గుట, ఆయా సము ఉన్నవారు కచ్చితంగా తేమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి పౌష్టికాహారం కొరకు ప్రతి పేషెంటుకు 1000 రూపాయలు ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, వీరికి 6 నెలల పాటు ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. దీంతో పాటు హెచ్ఐవి తో ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 100 రోజులు టీబీ అవగాహన కల్పించడం సర్వే చేయించి 60 మంది పేషెంట్స్ ను గుర్తించడం వారికి మందులు సరఫరా చేయడము జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్, సూపర్ వైజర్ యాదమ్మ ,ఎస్టిఎల్ఎస్ నవీన్ గౌడ్, టిబి కోఆర్డినేటర్ గోపాల్, టిబి హెల్త్ విజిటర్ రాజు నాయక్, ఎల్టీ నవీన్, ఏఎన్ఎం జంగమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగమంటూ డిగ్రీ విద్యార్థికి రూ.2.6 లక్షలు బురిడీ

సిటీబ్యూరో, మే 27 (నమస్తే తెలంగాణ): టెక్‌మహేంద్రలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించి ఓ డిగ్రీ విద్యార్థికి సైబర్‌నేరగాళ్లు రూ.2.6 లక్షలు బురిడీ కొట్టించారు. వివరాల్లోకి వెళ్తే .. గడ్డిఅన్నారం పోచమ్మ బస్తీకి చెందిన బాధితుడు డిగ్రీ చదువుతూ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తూ ..తన బయోడేటాను జాబ్‌పోర్టల్స్‌లో అప్‌లోడ్ చేశాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తి నుంచి బాధితుడికి ఫోన్ వచ్చింది. తన పేరు పోలవరపు సురేశ్ అని చెప్పి టెక్ మహేంద్రలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం ఉందని, నెలకు రూ.35వేల వరకు జీతం అని నమ్మించాడు. మూడు రోజుల్లో ఆఫర్ లెటర్ ఇప్పిస్తానని, అయితే కొంత ఖర్చవుతుందంటూ చెప్పాడు. దానికి సరేనంటూ బాధితుడు చెప్పడంతో ఆధార్‌కార్డు, బయోడేటాతో పాటు రూ.25 వేలు అడ్వాన్స్‌గా పంపాలని, ఆఫర్ లెటర్ వచ్చిన తరువాత మరో రూ.25 వేలు ఇవ్వాలని షరత్ పెట్టాడు. దీంతో ఆ విద్యార్థి.. రూ. 25 వేలు చెల్లించిన తరువాత.. మొత్తం డబ్బులిస్తేనే ఆఫర్ లెటర్ ఇస్తారంటూ చెప్పగా రూ. 50 వేలు ఇచ్చాడు. ఆ తరువాత మరిన్ని డబ్బులు కావాలంటూ దఫ దఫాలుగా రూ. 2.6 లక్షలు వసూలు చేశాడు. ఇంకా డబ్బులు అడుగుతుండడంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా. (1) Smt. Julekha W/o Mohd. Ibrahim, aged 45 years, Occ: Business, R/o H.No.4-49, Bandavelkicherla Village, Kulkacherla Mandal, Vikarabad Dist., (2) Mohd. Imran S/o Mohammed Ibrahim aged 28 years, Occ: Business, R/o H.No.4-49, Bandavelkicherla Village, Kulkacherla Mandal, Vikarabad Dist., **Applicant / Borrower / Prop. Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Schedule-1 : All that the part & parcel or residential house plot in Sy.No.697/AA2, extent 52 Sq.yards, situated within the limits of Kulkacherla Village & Mandal Vikarabad Dist. **Bounded by: East:** Sy.No.697, **West:** Road leading from Nancherla to Pargi, **North:** Sy.No.697, **South:** Sy.No.697.

Schedule-2 : All that the part & parcel of residential house plot in Sy.No.697/AA2 extent 148 Sq.yards, situated within the limits of Kulkacherla Village & Mandal, Vikarabad Dist. **Bounded by: East:** Sy.No.697, **West:** Sy.No.697, **North:** Sy.No.697, **South:** Sy.No.697.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

PUBLIC NOTICE

The General Public are hereby informed that my Clients Narala Sreedhar, S/o. N.Ramalingam, R/o:H.No. 10-5-83, Kisan Nagar, Karimnagar, Telangana and Nallam Pavan Kumar, S/o: Nallam Yella Goud, R/o: 1-7-1669, Balasamudram, Hanamkonda, Telangana has entered into a Agreement of Sale with Areely Lavanya, D/o: Bibireddy Dayakar, R/o: 7-1-402/6/1, Naga Nilayam, Gayathri Nagar Colony, SR Nagar, Ameerpet, Hyderabad, Telangana in respect of the property bearing Plot No. 60, admeasuring 100 Square yards in Survey No. 109/1, 109/3 & 109/4 situated at Vinayaka Nagar, Chevella (V & M) & Municipality, Ranga Reddy, Telangana and have paid a substantial amount towards the sale Consideration. Anybody having any kind of Right, Title, Interest or Objection in respect of documents of whatsoever nature for the above said sale transaction may contact the undersigned along with relevant documents if any within 10 days from the date of Publication of this Notice failing which my client will proceed with the Sale Transaction and thereafter no Objections of whatsoever nature will be entertained.

Sd/- **M.ABHIJITH REDDY,**
Advocate
H.No.12-2-422/28, Priya Colony, Gudimalkapur, Mehdipatnam, Hyderabad.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LEASE REQUIRED

★సంవత్సరం లీజుకు 10 Acres to 15 Acres భూమి కావాలి. కొత్తూరు, షాద్‌నగర్, తిమ్మాపూర్ పరిసర ప్రాంతాలవారు 15 సంవత్సరాలు సంప్రదించండి: 9182757179
NT-342957

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి..

సమన్వయ సమావేశంలో నగర సీపీ సీవీ ఆనంద్

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ ఆనంద్

సిటీబ్యూరో, మే 27(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరంలో బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుతూ పలు ప్రభుత్వ శాఖలు, మతపెద్దలతో హైదరాబాద్ సిటీ పోలీసులు మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అధ్యక్షత వహించి.. నగరంలో బక్రీద్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. జంతువుల అక్రమ రవాణాను అరికట్టడానికి భద్రతా కారణాల దృష్ట్యా కమిషనరేట్ చుట్టూ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని, వాహనాలను ఆపడానికి లేదా తనిఖీ చేయడానికి ప్రభుత్వ అధికారులు, చట్ట అమలు సంస్థలకు మాత్రమే అధికారం ఉందని ఆయన తెలిపారు. పశుసంవర్థక శాఖ పరంగా అన్ని తనిఖీ కేంద్రాల్లో పశువైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని, జీహెచ్ఎంసీ అధికారులు బక్రీద్‌కు ముందు అన్ని ప్రాంతాల్లో వీధి కుక్కలను పట్టుకునే బృందాలను మోహరించాలని, జంతువుల కళేబరాల తరలింపు కోసం ప్రతీ ఇంటికి పారవేసే కవర్లను సరఫరా చేయాలని, పండుగ రోజున వ్యర్థాలు, కళేబరాల సేకరణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పండుగ సమయంలో నిరంతర విద్యుత్‌ను అందించాలని, వాటర్‌బోర్డు, ఇంజినీరింగ్ అధికారులు నిరంతర నీటి సరఫరాను నిర్ధారించడంతో పాటు మురుగునీటి వ్యవస్థలను పర్యవేక్షించాలని సూచించారు. మత పెద్దలు పోలీసులకు సహకరించాలని, నగరంలో శాంతిని కాపాడే సమష్టి బాధ్యతను తీసుకోవాలని ఆనంద్ చెప్పారు.తనిఖీ కేంద్రాల్లో కేవలం నియమించబడిన పోలీసు సిబ్బంది, జీహెచ్ఎంసీ, పశుసంవర్థక సిబ్బంది మాత్రమే ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ సీపీ విక్రమ్‌మాన్‌సింగ్, జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ రఘుప్రసాద్, ఖైరతాబాద్ ఆర్టీవో 2 డాక్టర్ మల్లేశ్వరి, పశుసంవర్థకశాఖ అదనపు డైరెక్టర్ డాక్టర్ బాబు బేరి, రంగారెడ్డి జిల్లా వెటర్నరీ అధికారి సోమిరెడ్డి, ఎమ్మెల్యేలు మజిద్‌హుస్సేన్, కౌసర్ మోహియుద్దీన్, జుల్ఫికర్ అలీ, జాఫర్ హుస్సేన్ మేరాజ్, ఎమ్మెల్సీ మీర్జారహమత్ అలీబేగ్, మతపెద్దలు, ఖురేషీలు, మౌలానలు హాజరయ్యారు.

ఏసీబీ కోర్టుకు డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్‌లు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 27 (నమస్తే తెలంగాణ): సూర్యపేట డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.పార్థసారథితోపాటు ఇన్‌స్పెక్టర్ పి.వీరరాఘవులును మంగళవారం ఏసీబీ కోర్టు ఏడుట జైలు అధికారులు హాజరుపర్చారు. డబ్బు లివ్వమని డిమాండ్ చేయడం క